
కథ




పి.వి. జగన్నాయకి

# మతకువలు

మామిడి పిందెల వగరుతో, వేపపూవు చేదుతో, కొత్తబెల్లం తీపితో వచ్చిన చైత్ర శుద్ధ పాడ్యమినాడు చేసుకున్న ఉగాది పచ్చడి రుచితో మత్తెక్కిన నాలుక చైత్ర శుద్ధ నవమి నాటి పానకం, వడపప్పుకోసం ఆరాటపడింది. తాటాకు విసనకర్రలు వూగిన తాటాకు పందిళ్లు, వాటికి కట్టిన మామిడాకు తోరణాలు వైశాఖ మాసపు ఎండలకి వాడి, ఎండిపోతున్నాయి! పగటిని పెంచి రాత్రిని తగ్గిస్తోంది మొట్టమొదటి తెలుగు మాసం. నిద్రచాలని కళ్లు నిద్రపొమ్మని బలవంతపెడ్తున్నా, తెల్లారగానే ముగ్గువేయాలని బద్ధకం పక్కన పెట్టి నిద్రలేచినా, అలవాటుగా హడావిడిగా వచ్చే సూర్యుడు తన కిరణాల ప్రతాపాన్ని చూపిస్తూ ప్రతిపనికి అడ్డు తగలటం మొదలుపెట్టాడు.

తొమ్మిది గంటల నుండి కాలేజీకి వెళ్లటానికి హడావిడి పడ్తారు ఈయన! వేసవికాలపు ఉక్కకు తట్టుకోలేక నెమ్మదిగా పనులు చేసుకునే నాకు ఈ హడావిడి చికాకు పెడ్తుంది. వంట చేసి వడ్డించాలి. మధ్యాహ్నం తినటానికి పాక్ చేయాలి. అందులో నాలుగు రోజుల్నుంచీ మరీ విసుగ్గా వుంది. వడియాలకి, ఇడ్లీలకి, దోసెలకి, పెసరట్లకి పప్పు రుబ్బటం, రోట్లో పచ్చళ్లు చేసుకోవటం మూలంగా భుజాలు బాగా నెప్పి చేశాయి. వేసవిలో ఇవన్నీ గ్రైండర్‌లో చేస్తే పులుపు వాసన వస్తాయి. తగ్గిపోతుందిలే అనుకుంటున్నా, భుజాలు లాగటం తగ్గలేదు. ఈయన్ని మాత్రలు తెమ్మన్నాను. లేకపోతే 'మీ బట్టలు ఉతకను. మీరే ఉతుక్కోవాలి' అని బెదిరించాను. మర్చిపోయారేమో ఆ మహానుభావుడు. అది ఒప్పుకోకుండా, "పాతికేళ్లుగా లేనిది ఇప్పుడు కొత్తగా ఇదేంటి? అయితే విడిచినవే వేసుకుంటాను!" అంటూ నామీదే దాడి చేస్తారు. విడిచిన బట్టలు వేసుకోవడం నా కిష్టముండదు.

అది మా అమ్మ నేర్పిన మంచి అలవాటు. చిరిగిన బట్ట అయినా శుభ్రంగా ఉతికి కట్టుకునేది మా అమ్మ. నా పిల్లలకి అదే అలవాటు. అందుకే తక్కువ ధర బట్టలు ఎక్కువ ఉంటాయి మాకు.

కాలేజీకి వెళ్తోన్న ఆయనతో అన్నాను "నిజంగానే భుజాలు బాగా నెప్పిచేశాయి. చేతులెత్తి పని చేయలేకపోతున్నాను" అన్నాను బాధగా.

స్కూటర్ స్టార్టు చేస్తూ, "అన్ని నెప్పులకీ మందు ఒక్కటే!" అని గొణుగుతున్న ఆయన్ను చూసి మండిపోతూ "ఇంటికి రండి... రాగానే అన్ని పనులు మీచేత" అనేలోపల నా మాట పూర్తికాకుండానే, గేటు తీసి నన్నే వేసుకోమన్నట్టు చిన్నగా నవ్వుతూ వెళ్లిపోయారు. మళ్లీ సాయంత్రమే ఇంటికి రావటం! ఈలోపల ఒక్క ఫోన్‌కాల్ కూడా ఉండదు.

'ఇలాగే చేయండి....ఎప్పుడో ఇల్లొదిలి వెళ్లిపోతాను'...ఆ మాటలు పైకి అంటే, 'ఎప్పుడు వెళ్లాలనుకుంటున్నావో చెప్పు...శెలవు పెట్టాలికదా! నీ బట్టలతో నా బట్టలూ సర్దు" అంటారు చాలా మామూలుగా.

వేసవిలో ఎవరింటికన్నా వెళ్లాలన్నా ఇబ్బందే. 'వాళ్లుకూడా వేసవిని ఓర్చుకుని మనల్ని ఆదరించాలి కదా అంటారు పైగా.'

మాకు బంధువులు ఉన్నారు. ఒకరైతే, ఎవరైనా ఎప్పుడైనా వస్తున్నామని ఉత్తరం రాస్తే చాలు టాంకుల్లో నీళ్లన్నీ ఖాళీచేసి పెడ్తారు. దెబ్బతో వచ్చినవాళ్లు మూటాముల్లె సర్దాల్సిందే! పొరపాటున చెప్పకుండా వెళ్తే వాళ్లింట్లో పాలు, వాళ్ల అజాగ్రత్తవల్ల తాగినా, మీరు వచ్చారు కాబట్టే మా ఇంట్లో పాలన్నీ పిల్లి తాగేసింది అంటూ మెకాలికీ-బోడిగుండుకీ జోడు కడ్తారు. అదే వాళ్లు మా ఇంటికి వస్తే మా పిల్లలు, 'మా చదువుకి ఇబ్బందిగా వుందమ్మా! వాళ్లెప్పుడు వెళ్తారు?' అని అనేదాకా కాలక్షేపం చేస్తారు. పిల్లల చదువుల్ని దృష్టిలో పెట్టుకుని మర్యాదగా వాళ్లని వదిలించుకోవాల్సిందే! ట్యూషన్లు అలవాటులేని మా పిల్లలు, తెలియనివి చెప్పించుకుంటూ వాళ్ల డొడీచుట్టూ తిరుగుతూ ఉంటారు. అందుకే కొంతమంది బంధువుల్ని చూడగానే నత్తల్లా ముడుచుకుపోతారు. వాళ్లు వెళ్లగానే బయటకు వస్తారు.

డబ్బు ఉన్నా, సౌఖ్యాలున్నా మారని మధ్యతరగతి మనస్తత్వాలు కొందరివి.

రానురాను విపరీతమవుతున్న వేసవి భరించలేక, "ప్రజాప్రతినిధులకైతే కరెంటుకు కానీ ఖర్చు పెట్టకుండా, ఎ.సి. రూముల్లో ఉంటారు. ఎ.సి. కార్లలో తిరుగుతారు" అన్నాను.

"వాళ్ల సంగతి మనకెందుకు? నీకు ఎ.సి. కావాలంటే చెప్పు...కరెంటు బిల్లు కట్టేది నేను! నీ కెందుకు బాధ?!" అన్నా రాయన.

ఆ మాటలకు నాకు సిగ్గనిపించింది. ఎవరో సుఖపడ్తున్నారని అనుకోవడం ఎందుకు? నాకేం కావాలో తెలుసుకోవాలి గాని. మళ్లీ ఎ.సి. సంగతి ఎత్తకుండా ఓ సంఘటన జరిగింది.

ఓ రోజు మధ్యాహ్నం ఎండ బాగా వున్నవేళ... ఇద్దరు పిల్లలు మా ఇంటిముందు నిలబడి, "అమ్మా" అని పిలిచారు.

నేను బయటకు రాగానే, "ఏదన్నా పని చెప్పండమ్మా చేస్తాం!" అన్నారు.

"ఈ ఎండలో ఏ పని చేస్తారురా!" అన్నాను.

"మొక్కలదగ్గర రాలిన ఆకులు తీసేయమంటారా?" అని అడిగారు.

వాళ్ల మొహాలు వాడి రాలిన ఆకుల్లానే ఉన్నాయి.

ఆ ఎండలో ఆ పసివాడిచేత పని చేయించడానికి మన సొప్పలేదు.

"ఏం పనిలేదురా!"

"ఆకలేస్తోందమ్మా...కాస్త అన్నం పెట్టండి." అన్నాడు ఒకడు.

ఇంకోడు సిగ్గుపడ్తూ, "పొద్దున్న అమ్మఅయ్య పనికి వెళ్లేటప్పుడు చద్దన్నం పెట్టారు! ఈ ఎండలకి అది అరిగిపోయింది" అన్నాడు.

ఇంకేం మాట్లాడకుండా ఇంట్లోకి వచ్చి, ఉన్న అన్నంలో పెరుగు కలిపి, అరటిపళ్లు వేసి వాళ్లకి ఇచ్చాను.

అన్నం తిని, నే నిచ్చిన చల్లటి నీళ్లు తాగి కబుర్లు చెప్పుకుంటూ ప్రహరీ గోడ నీడలో సాయంత్రం వరకు నిద్రపోయారు. నిద్ర లేచి నవ్వుతూ నాకు టాటా చెప్పిన వాళ్ల మొహాల్లో స్వచ్ఛత, ప్రసన్నత చూశాక, మళ్లీ ఎ.సి. విషయం ఎత్తలేదు నేను. ఎంత చెట్టుకు అంతగాలి అనుకుని తృప్తిపడ్డాను.

మా పెద్దమ్మాయితోపాటు చిన్నమ్మాయి కూడా చదువులకి విదేశాలకు వెళ్లాక తీరిక ఎక్కువైనట్లు అన్పించేది. చిన్నది ఉంటే ఎన్నో ప్రశ్నలతో విసిగించేది. పెద్దదానికి అంత అల్లరి రాలేదు. పుస్తకం చేతికిస్తే, ఉయ్యాల్లో వూగుతూ గంటలు గడిపేస్తుంది. చిన్నది అవసరమైతేనే పుస్తకం తీస్తుంది.



## పాపం, ఆ జంట!

ధర్మేంద్ర-హేమమాలినుల ముద్దు బిడ్డ ఈశాదేవల్, హృతిక్‌రోషన్ బావమరిది జాయేద్‌ఖాన్‌తో కలిసి 'చురాలియా హై తుమ్ నే' చిత్రంలో చేస్తున్నారు. దాని తాలూకు షూటింగుల కోసం బాంకాక్ వెళ్లారు, రెండు వారాల పాటు. 'చురాలియా హై తుమ్ నే' అంటే 'నీవు దొంగిలించావు' అనర్థం. ఆ దొంగతనం చేసింది మరి దేన్నో కాదు, మనసునని చెప్పకుండానే తెలిసిపోతుంది కదా! చిత్రం పేరును సాకుగా తీసుకుని, ఈశ, జాయేద్ బాంకాక్‌లో తామే నిజజీవితంలోనూ జంటా? అనిపించేలా బాగా దగ్గరైపోయార్ట. కానీ పాపం, జాయేద్ గర్ల్ ఫ్రెండ్, ప్రియుడితో సరదాగా గడుపుదామని అక్కడి కొచ్చేసిందట యమర్జెంటుగా. ఇహ నీ జంట ఆమెను చూసి ఉసూరుమందట!

ఎన్.



ఒకసారి చాలా చిత్రమైన ప్రశ్నే అడిగింది. "అమ్మా! మగవాళ్లు భార్య చనిపోగానే వెంటనే మళ్లీ పెళ్లి చేసుకుంటారు గదా! ఆడవాళ్లు ఎందుకు ఆ పని చేయరు? ఎవరిష్టం వాళ్లది అనే తిక్క సమాధానం చెప్పకు" అని.

దానికి జవాబు ఏం చెప్పాలో తెలియలేదు. నేను చదివిన ఒక ఇంగ్లీషు కథ చెప్పాను. మనుషుల్లో దాగివున్న సున్నితభావాల్ని తట్టి లేపే కథలు ఆంగ్లంలో ఎన్నో ఉన్నాయి.

ఆ కథలు చదువుతున్నంతసేపూ అందులో ఏమీ లేనట్లే అనిపిస్తుంది. చదివాక అర్థమై, అనుభూతి మిగుల్తుంది.

సున్నిత భావాల్ని సున్నితంగా తెలియజెప్పే కథల్లో ఆర్.కె. నారాయణ్ కథలు ఎన్నదగ్గవి. పాతతరం కథలైనా, పది తరాలకి సరిపడే అనుభూతుల్ని, సందేశాల్ని అందిస్తాయి. ఆ రోజుల్లో, ఆంగ్ల భాషా సాహిత్యం మన సాహిత్యంపై ప్రభావం చూపించడం మూలంగా, కావ్య కవిత్వం లోంచి భావ కవిత్వం మొగ్గలు తొడిగింది.

అవి మొదటి ప్రపంచపు యుద్ధపు రోజులు. జాతీయ భావాలు ప్రజల్లో ప్రబలంగా అల్లుకుపోతూ, ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య భావాల్ని రగిలిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్తగా పెళ్లి అయిన ఒక యువకుడు, తన భార్యను తనవారింట్లో వదిలి సైన్యంలో చేరతాడు. శత్రువర్గం కురిపించిన బాంబుల దాడిలో ఆ యువతి పుట్టిన ఊరు మంటలకు ఆహుతైపోతుంది. కన్నవారిని, తోబుట్టువులను పోగొట్టుకున్న ఆ యువతి, అందరికి సేవలు చేస్తూ అత్తవారింట్లో వుంటూ, భర్త రాకోసం ఎదురుచూస్తూ వుంటుంది. విపరీతమైన నష్టాన్ని ప్రపంచానికి కల్గించిన యుద్ధం ఆగిపోతుంది. అగ్రరాజ్యాలు ఆర్థికంగా చితికిపోతాయి. కొన్ని సంవత్సరాలకి యుద్ధప్రభావాన్ని తట్టుకుని మిగిలిన దేశాలు, అగ్రరాజ్యాలు నిలదొక్కుంటాయి. సైన్యంలో చేరిన ఆమె భర్త తిరిగిరాడు. యుద్ధంలో చనిపోయాడని అందరూ నిర్ధారించుకుంటారు. అప్పటినుండి ఆమె పాట్లు మొదలవుతాయి. భర్తలేని ఆమెను అందరూ తక్కువగా చూస్తారు. ఆమె ఆ ఇంట్లో పనిచేసే ఒక యంత్రంలా మారుతుంది. అప్పుడప్పుడు ఆమె మనసులో ఓ ఆశ తళుక్కుమనేది... తనకంటూ ఓ జీవితం ఉండాలని, ఆ జీవితంలో అలసటలేని ఆనందాన్ని అనుభవించాలని'. అది తీరని కోరిక అని తెలిసినా, ఆమె మనస్సు మాత్రం ఆరాటపడేది. ఇంతలో వరుసగా నాలుగైదు సంవత్సరాలు వానలు పడక తీవ్రమైన కరవు వస్తుంది. ఉన్న ఊళ్లో బ్రతకలేక, పారిశ్రామికీకరణ జరిగిన నగరాలకు తరలిపోవటం మొదలుపెట్టారు ప్రజలు. వారిలో ఆ యువతి అత్తవారి కుటుంబంకూడా ఉంటుంది. అందరూ వెళ్లిపోయినా ఆ యువతిమాత్రం వెళ్లదు.

మర్నాడు తెల్లవారుఝామున వీధి తలుపు దబదబ బాదుతున్న చప్పుడుకి ఆ రాత్రంతా హాయిగా నిద్రపోయిన ఆమె తలుపు తెరుస్తుంది. యుద్ధంలో కాలూ, చెయ్యి, కన్ను పోగొట్టుకున్న భర్త గుమ్మంముందు నిలబడి ఉంటాడు. అతన్ని గుర్తుపట్టిన ఆమె లోపలికి రావటానికి దారి ఇస్తుంది.

మా చిన్నమ్మాయికి ఈ కథ అర్థం అయిందో, లేదో గాని-"ఏ రాయి అయితేనేం వళ్లూడగొట్టుకోడానికి అనుకుని మళ్లీ పెళ్లి చేసుకోరేమో" అంది అల్లరిగా.

"తప్పమ్మా! అలా మాట్లాడకూడదు" అని మందలించాను.

జీవితాల్ని సరిగ్గా అర్థం చేసుకోలేని వయస్సు. జీవితమనే చదరంగపు పలకమీద నలుపు, తెలుపు గళ్లు ఉంటాయి. నలుపు గళ్లల్లో బాధల్ని, తెలుపు గళ్లల్లో అనుభూతుల్ని దాచుకుని అప్పుడప్పుడు తలచుకోవడమే జీవితం.

ఎండలు ముదుర్తున్నాయి. తాటిముంజలు, కొబ్బరిబొండాలు, పుచ్చకాయలు మా పల్లెటూరి వేసవి పంటలు. జీడిమామిడి తోటల్లోంచి వచ్చే జీడిమామిడిపళ్ల గుభాళింపు ప్రకృతికి పరిమళపు స్ప్రే! చుట్టూ తోటల్లో మగ్గుతున్న బంగినపల్లి, ఊరగాయకోసం తయారవుతున్న పెద్దరసాలు! సాయంత్ర మయ్యేసరికి ఇంటింటికి అమ్మకానికి వచ్చే మల్లెలు. స్వచ్ఛతను మోసుకువచ్చే మలయమారుతం. ఇవన్నీ వేసవికాలపు అందాలకి ఆనవాళ్లు.

ఓ రోజు మధ్యాహ్నపు వేళ ఏమీ తోచక మా అమ్మాయి టేబుల్‌మీద ఉన్న సినిమా పేపరు తీశాను. మా గరువుమీదకు పేపరు రాదు. రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రతిరోజూ సైకిల్ రిపేరుకు వస్తోందని పేపర్‌బోయ్ రావటం మానేశాడు. ఈయనకు పేపరు చదివే అలవాటే లేదు. ఎంతసేపూ సబ్జెక్టు పుస్తకాలే. నేను పేపర్ కోసం ఆరాటపడ్డా ఫలితం ఉండదు. ఏదన్నా కొత్త న్యూస్ వుంటే, డిపార్ట్‌మెంట్‌లో వాళ్లు అనుకుంటే అది వచ్చి నాకు చెబుతారు. వార్తలు వచ్చే టైమ్‌కి ఏ పనో వుంటుంది. లేదా, మా అమ్మాయి ఫోన్ చేస్తుంది. అందుకే ఏ రోజు వార్తలు ఆ రోజు తెలుసుకునే అవకాశం చాలా తక్కువ. రోడ్లు వేయించాలనీ నాలాంటి పేపరు అభిమానులు మా ప్రజాప్రతినిధిని అడిగితే, ఏభైలక్షలు శాంక్షన్ చేసినట్లు కాగితం చూపించాడు. కాగితంమీద ఉన్న రోడ్లు కాలనీలోకి వస్తాయా మరీ విడ్డూరంగానీ! నేను తీసిన పేపర్లో మంచి

## సెక్సీ చిత్రాల ముందడుగు!

ఒకప్పుడు సెక్సీ చిత్రాలు ఆంగ్లంలోనో, హిందీలో బి, సి గ్రేడ్ల ముద్రలు వేసో నిర్మించేవారు. ఇప్పుడు మాత్రం కామెడీ, యాక్షన్, రొమాంటిక్ చిత్రాల్లాగా సెక్సీ చిత్రాలు కూడా నిర్మించటం ప్రారంభించారు బాలీవుడ్‌లో. వాటిలో మొట్టమొదటిదిగా బాలీవుడ్ నటుడు జాకీష్రాఫ్ నిర్మిస్తున్న 'బూమ్'ను చెప్పుకోవచ్చు. దీని దర్శకుడు కైజాద్ గుస్తాద్. దీంట్లో మోడల్స్, గాంగ్‌స్టర్ల మధ్య సెక్స్‌ను విచ్చలవిడిగా చూపించారట. ఇలాగే మహేశ్‌దత్తానీ చిత్రం 'మాంగో సూఫ్లే'లోనూ పెళ్లయిన వారి మధ్య సెక్స్‌నూ, హంసల్ మెహతా చిత్రం 'ఐసా హో రహా హై'లో జంటలు తమ భాగస్వాములను మార్చుకుని అనుభవించిన శృంగారాన్నీ చిత్రీకరించారట. ఎన్. చంద్ర చిత్రం 'ఎక్స్‌క్యూజ్ మీ'లో కూడా ప్రణయం విపరీతంగానే సాగిందట. హిందీ చిత్రాల్లో కనిపించే రకరకాల విషయాలకు ఆంగ్లచిత్రాలో, దక్షిణాది చిత్రాలో మూలమని ఎవరికి తెలియదు? ఇప్పుడు రాబోతున్న ఈ సెక్సీ చిత్రాలకు కూడా వరుసగా, 'లెమన్ సాప్సికల్, గోయింగ్ స్టెడీ, హాట్ బబుల్ గమ్' వగైరాలట.

ఎన్.



దర్శకుడు మణిరత్నంతో ఇంటర్వ్యూ కనిపిస్తే చదివాను. 'మీరెందుకు మీ సినిమాల్లో మీ భార్య సుహాసినిని హీరోయిన్‌గా తీసుకోరు!' అని అడిగితే, ఆయన ఇచ్చిన జవాబు నాకు నచ్చింది.

"పెళ్లి కాకముందు అడిగాను! 'చెయ్యను' అని నిర్మొహమాటంగా చెప్పింది. ఆ విషయం నేను మర్చిపోలేదు."

ఎవరికైనా ఈ పసిమనసు మనస్తత్వం ఎదపొరల్లో ఎక్కడో ఉంటుందేమో!

ఒకసారి మా ఇంట్లో సందెగొబ్బెమ్మ పేరంటానికి రేడియోలో లలిత సంగీతం పాడే ఒక ఆవిడను ఆహ్వానించాం. పదిసార్లు ఫోన్ చేస్తే వచ్చింది. గొబ్బిపాట పాడింది. ఆ తర్వాత మళ్లీ ఏడాది పిలిచాం. 'ఒకసారి వచ్చాను గదా!' అని సాగదీసింది. ఎవరైనా అభిమానం ఉంటే పిలుస్తారు అన్న విషయం ఆమెకు అర్థం కాలేదేమో అనుకుని ఊరుకున్నాను. ఇలా ఎన్నో తలపులు నా మదిలో కువకువలాడుతున్న వేళ పోస్ట్‌మాన్ కేక వినిపించింది. ఏమరుపాటిగా ఉన్న నేను ఉలిక్కిపడి బయటకు వచ్చాను.

"తొందరగా రండమ్మా! ఎండ మండిపోతోంది. ఇవాళ ఈ గరువుకి మీ ఒక్క ఉత్తరమే వచ్చింది! అమ్మాయి దగ్గర్నుంచి అని వెంటనే వచ్చాను. లేకపోతే, నాలుగైదు ఉత్తరాలు వచ్చాక అన్నీ పట్టుకుని గరువు మీదకు వచ్చేవాడిని." వాడిన మొహాన్ని రుమాలుతో తుడుచుకుంటూ అన్నాడు.

"అలా అనకూడదు! డ్యూటీ చేయొద్దూ! ఎవరైనా వింటే, వాళ్లకు రావల్సిన ఉత్తరాలు మీరు సరిగా అందించటం లేదేమోనని అనుమానపడ్తారు" అంటూ ఆ ఉత్తరం తీసుకుని ఫ్రం అడ్రసు చూసి, "అమ్మాయి దగ్గర్నుంచే" అన్నా.

"మీ ఇంట్లో నెట్ ఉందేమో కదమ్మా?" అంటూ వెళ్లిపోయాడు పోస్ట్‌మాన్.

ఉత్తరం చించాను. అందులో---

"అమ్మా! ఇప్పుడు నువ్వు ఏం చేస్తుంటావో చెప్పనా! ఎప్పుడూ ఫోన్లో, నెట్‌లో తప్ప కాగితాలలో పలకరించని నీ పెద్దకూతురు మొట్టమొదటిసారిగా ఉత్తరం రాసిందని మురిసిపోతూ, ఆశ్చర్యపోతావు. సంతోషంతో పొంగిపోతూ మంచిపాట ఒకటి పాడేస్తావు. ఇప్పుడు టైం మనకు రెండవుతుందేమో. ఎందుకంటే, మన గరువుకు పోస్ట్‌మాన్ వచ్చే టైమ్ అదే కదా!

'ఈ వేళలో నీవు ఏం చేస్తుంటావో!' అని పాటపాడుతూ ఈ ఉత్తరం రాస్తున్నాను. ఉత్తరం, దక్షిణం తలుపులు తీసుకుని, హాలంతా తడిబట్టతో తుడుచుకుని, గుమ్మంమీద తల పెట్టుకుని పడుకుని పాటలు పాడుకుంటూ, పుస్తకాలు చదువుకుంటూ, అప్పుడప్పుడు సంపెంగచెట్టు కేసి చూస్తూ, సాయంత్రానికి ఎన్ని సంపెంగలు వాసనలతో వయ్యారాలు ఒలకబోస్తాయో లెక్కిస్తూ నిండా మొగ్గలున్న మల్లెచెట్టను చూసుకుంటూ నిన్ను నువ్వు మరచిపోతూ ఉంటావు. ఎవ్వరూ లేని ఆ ఏకాంతంలో, ఏ శబ్దమూ రాని ఆ నిశ్శబ్దంలో, దారి తప్పి అలసట తీర్చుకోటానికి మామిడిచెట్టు మొదట్లో ముడుచుకున్న పామును చూసి, 'నేను ఒకదాన్ని ఉన్నానని తోడుగా ఉంటానికి వచ్చావా?' అని పలకరించి, శబ్దం చేసి దాన్ని తోలేసి ఊపిరి పీల్చుకుంటూ ఉంటావు. అమ్మా! ఎన్నో వేల మైళ్ల దూరంలో సముద్రానికి ఆవల ఉన్నా, మన ఇంటిని తలచుకుంటే మనసు మధుర మవుతుంది. ఈ దేశంలో ఎన్ని సుఖాల్ని అనుభవిస్తున్నా, మనదేశంలో ఉన్న కష్టాల మాధుర్యాన్ని అనుభవించాలనే ఉంటుంది. దేశాలకు సరిహద్దులు లేవు....ప్రపంచమంతా ఒకటే అనుకున్నా మనదేశం అనే పొసెసివ్‌నెస్ మనస్సుకు తాకుతూనే ఉంటుంది. ఈమధ్య ఒక పార్టీలో...ప్రాజెక్టు పనిమీద ఇండియాకు వచ్చిన ఒక అమెరికన్.... ఇండియా గురించి, ఇండియన్స్ గురించి చాలా తక్కువ చేసి మాట్లాడాడు. ఇండియన్సులో సిన్సియారిటీ లేదట! మనీ ప్లేస్ మెనీ రోల్స్ ఇన్ ఇండియా అని విమర్శించాడు. ప్రతిభకు చోటు లేదు. ఇతర దేశాల గురించి కబుర్లు చెప్తారు. కాని, ఇతర దేశాలలో ఉన్న పరిశుభ్రతను వాళ్లు పాటించరు. ఏ పేపరు చూసినా రాజకీయ నాయకుల బొమ్మలే. పని తక్కువ. ప్రచారం ఎక్కువ అని ఏకేస్తుంటే నేనేం మాట్లాడలేకపోయాను. ప్రతి నాణానికి బొమ్మా-బొరుసూ ఉంటాయని కొంచెం కఠినంగానే జవాబిచ్చాను. చిన్నబుచ్చుకున్నాడు. మనది ప్రాచీన సంస్కృతి, సంప్రదాయంగల దేశం కదమ్మా! ఎంతో ఊహించుకుని వస్తారు, అశోకుడు, రాముడు పరిపాలించిన దేశం! నీతి ధర్మం నిల్వ ఉన్నాయనుకుంటారు. మనది, మన దేశం అన్న భావన తక్కువగా ఆలోచించనీయదు. 'మన' అన్న పదంలోనే 'గొప్పతనం' ఉంది కదమ్మా!

అమ్మా! ఈ రోజు డాక్టరు దగ్గరకు వెళ్లాను. రాగానే 'అమ్మదొంగా...నిన్ను చూడకుంటే నాకు బెంగ' అంటూ, నువ్వు పాడే పాట పాడుకున్నాను. రూపుదిద్దుకోని నా పిల్లమీద నాకే ఇంత మమకారం ఉంటే, ఇరవైయేళ్లు మమ్మల్ని పెంచిన నువ్వు మాకోసం ఎంత ఆరాటపడ్తూ వుంటావో! ఇప్పు డేమనిపిస్తుందో తెలుసా, అమ్మా! కాగితం అంతా పాలగుమ్మి విశ్వనాథం వాక్యం ఒక్కటే: మా ఊరు ఒక్కసారి పోయిరావాలి....జ్ఞాపకాల బరువుతో తిరిగిరావాలి! అని రాయాలనిపిస్తోంది. ■



## షారూఖ్ కూడా నేర్చాడు!

షారూఖ్‌కు కూడా బాలీవుడ్ గాలి బాగానే తగిలిం దనిపిస్తుంది, ఈ సమాచారం వింటే. 'శక్తి' చిత్రంలో "ఇష్క్ కమీనా..." అనే పాటొకటుంది. ఆ పాటకు శిల్పాశెట్టిని తీసుకుందామనుకున్నాడు దర్శకుడు. కానీ షారూఖ్ ఏం రాజకీయం చేశాడో ఏమో కానీ, ఐటమ్ పాటలు చేసి సక్సెస్ సంపాదించిన శిల్పాశెట్టికి బదులుగా, ఐశ్వర్యారాయ్‌కి అవకాశం ఇప్పించాట్ట. నిజానికి దర్శకుడైతే శిల్పనే తీసుకుందామని డిసైడైపోయి వున్న తరుణంలో జరిగిన మార్పిది. అప్పుడు శిల్పను అవుట్ చేయించి, తన 'హీరో' చేత డాన్సు చేయించి తీరాల్సిందేనని దర్శకుడి మీద ఒత్తిడి తెచ్చాట్ట ఖాన్. చూడబోతే, 'ఇష్క్' (ప్రేమ) అనేది నిజంగానే 'కమీనా' (నీచం) గా వున్నట్టుందే! అనుకుంటున్నారట బాలీవుడ్ జనం.

ఎన్.